క్లుప్తంగా

చేగువేరా జయంతి



భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలో ఏఐవై ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం చే గువేరా జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొమురయ్య భవనంలో చేగువేరా చిత్ర పటానికి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడని ఆయన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, లావణ్య, రాధిక పాల్గొన్నారు.

కళాకారులు తరలిరండి

కాళేశ్వరం: రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా నుంచి ఈనెల 16న హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు నిరుద్యోగ కళాకారులు తరలిరావాలని జిల్లా నిరుద్యోగ ఉద్యమ కళాకారుడు రాజ్ పడువలి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతీ ఉద్యమ కళాకారులకు న్యాయం చేసే వరకు ఉద్యమించాలన్నారు.

ర్యాలీకి తరలిన నాయకులు

మల్హర్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకుల తీర్పు నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే విజయోత్సవ ర్యాలీకి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో మండల నాయకులు మంగళవారం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు మాదిగ, నారమల్ల నవీన్, తాండ్ర దినేష్ పులిగంటి అవినాష్, ఇందారపు, అరుణ్ మాదిగ, ఇందారపు సిద్దు మాదిగ, కేసారపు వరుణ్ ఇందారపు, శ్రీనివాస్, నారమల్ల, రంజిత్, గడ్డం శశి, ఇందారపు అభి తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణ మెకానిక్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నట్లు అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రాము తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా బొల్లం అనిల్ కుమార్, సెక్రటరిగా గంధాల సంతోష్, జాయింట్ సెక్రటరీగా మహేష్, కోశాధికారిగా అట్కాపురం సురేందర్, ఉపాధ్యక్షుడిగా ముద్దసాని స్వామి, ప్రచార కార్యదర్శిగా తాడేం సంతోష్, కార్యవర్గ సభ్యులుగా ప్రదీప్, శ్రీకాంత్, అశోక్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటకటించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ సురేష్, మెకానిక్‌లు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

కాటారం: చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా మండలంలోని వీరాపూర్ శివశంకర్ చెరువు నుంచి గూడురు చెరువుకు నిర్మించనున్న అప్రోచ్ కెనాల్ ప్రతిపాదిత పనులకు కావాలిస్న స్థలాన్ని మంగళవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. కెనాల్ నిర్మాణ మార్గం, పొడవు, అవసరమయ్యే భూ సేకరణ తదితర అంశాలపై ఆరా తీశారు. పూర్తి వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు ప్రతిపాదించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇరిగేషన్ ఏఈఈ వెంకన్న, కాటారం రేంజర్ అసిఫ్ అలీ ఉన్నారు.

తమలపాకులతో అలంకరణ

కాటారం: శ్రావణమాస మంగళవారం పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారు తమలపాకుల మహా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుడు కొండపర్తి శ్రావణ్ ఆధ్వర్యంలో సుమారు 1500 తమలపాకులతో స్వామి వారిని అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయ పురోహితుడు నిఖిల్ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీర్ల శ్రావణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు మద్ది నవీన్, భక్తులు దోమల సమ్మయ్య, బొల్లం రాజబాబు, వెంకటేశ్, గొని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంపు

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో థర్డ్ ఫేస్ ద్వారా ప్రవేశం కోసం ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ఈ నెల 17 వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌సీవీటీ ప్యాట్రన్ కింద కోపా, డ్రాఫ్ట్స్‌మెన్, సివిల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ విభాగాల్లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలు ఆన్‌లైన్‌లో సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్సైని కలిసిన నాయకులు

రేగొండ: రేగొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్‌ను భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజ్ కిష్టయ్య ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. మాజీ ఎంపీటీసీ పట్టెం శంకర్ నాయకులు పున్నం రవి, కోలేపాక సాంబయ్య, చంద్రమొగిలి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి



మల్హర్: తాడిచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



మొగుళ్లపల్లి: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మల్హర్: ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని మంథని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కా మోహన్ రావు, మండల అధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలంలోని తాడిచర్లలో మంగళవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి చొప్పరి రాజు, నాయకులు మల్లెవేణి రమేష్, నూతి నరేష్, బండి శ్రీనివాస్, గాదనవేన రాజయ్య, షేక్ నిషాన్ పాషా, చిగురు సంజీవ్, ఐలపురం సందీప్. తూండ్ల రాజయ్య, రాజగట్టయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్‌రెడ్డి అన్నారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హర్ ఘర్ తిరంగ యాత్ర బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ఎంతోమంది మహానీయులు ప్రాణ త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని అలాంటి వారిని స్మరించుకోవడం దేశభక్తిని పెంపొందించుకోవడానికి హర్ ఘర్ తిరంగ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మహనీయుడైన అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేసి అలంకరించారు. అనంతరం మొగుళ్లపల్లి చౌరస్తాలో సామూహిక వందేమాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, భాస్కర్, భిక్షపతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్యూరిఫయర్ బహూకరణ



ప్యూరిఫయర్‌ను అందజేస్తున్న మహేష్

మల్హర్ : మండలంలోని తాడిచర్ల ప్రాథమిక పాఠశాలకు గజాడి సడవలి జ్ఞాపకార్థంగా రూ.15 వేల విలువ గల ఆర్ఓ వాటర్ ప్యూరిఫయర్‌ను ఉపాధ్యాయుడు గజాడి మహేష్ మంగళవారం హెచ్ఎం సదానందం ఆధ్వర్యంలో బహూకరించారు. అలాగే పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఐడీ కార్డ్, బెల్ట్‌లను సైతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పాఠశాలలో మహేష్ 12 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్ బాబు, తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయడు భాస్కర్ రావు, రామారావుపల్లి పాఠశాల హెచ్ఎం పద్మ, రుద్రారం ఉపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, కవిత, సురేష్ పాల్గొన్నారు.

చిట్యాలలో బంద్ సంపూర్ణం

చిట్యాల : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణహోమానికి నిరసనగా మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బంద్ నిర్వహించారు. దీంతో వ్యాపారస్తులు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు బుర్ర వెంకటేశ్‌గౌడ్, కనుకుల లక్ష్మారెడ్డి, చెక్క నర్సయ్య, రాఘవరెడ్డి, వెల్పుల రాజ్‌కుమార్, మాచర్ల రఘు, మైదం శ్రీకాంత్, శ్రీహరి, గుండ సురేష్, మాసు రమేష్, గజనాల రవీందర్, శ్రీనివాస్, ఐలయ్య, రాయిని శ్రీనివాస్, బుర్ర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు

కాటారం: మండలంలోని రేగులగూడెంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు సోమవారం ఆందోళన చేపట్టారు. దీంతో స్పందించిన పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పలు కాలనీల్లో పొక్లెయినర్‌తో డ్రెయినేజీలు తవ్వించి రోడ్లపై ఉన్న మట్టి, చెత్తాచెదారాన్ని తొలగించారు. నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పనులను ఎంపీఓ వీరస్వామి పర్యవేక్షించారు.

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మొగుళ్లపల్లి: మండలంలో 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని సీపీఐఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్, వీసీకే ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ అంబాలా అనిల్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీతకు వారు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మండలంలో 25 గ్రామాల నిరుపేదలకు ఎలాంటి రోగాలు వచ్చిన పెద్ద ఆస్పత్రికి పోవాలంటే ప్రైవేట్ వాహనాల్లో పోవాల్సి వస్తుందని వాపోయారు. తక్షణమే ప్రభుత్వం అంబులెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వార్డెన్లు రోజు వారీగా విధుల్లోకి రావడం లేదన్నారు. వార్డెన్స్ స్థానికంగా ఉండే విధంగా చర్యలు తీసుకుని మెనూ ప్రకారం భోజనం అందించేలా చూడాలన్నారు. వారి వెంట చెరిపెల్లి విజయ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

రేగొండ: రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలోని దమ్మన్నపేట క్రాస్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. గణపురం మండలంలోని గుర్రంపేట గ్రామానికి చెందిన అల్లూరి సుధాకర్, దూడపాక రవీందర్ పరకాలకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా దమ్మన్నపేట క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం క్షతగాత్రులను పరకాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



సీసీ కెమెరాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై అభినవ్

కాటారం: సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో మంగళవారం సీసీ కెమెరాల ఏర్పాటు, ఉపయోగాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే ప్రతి సంఘటన రికార్డు అవుతుందని తెలిపారు. ఏవైన అనుకొని సంఘటనలు జరిగినప్పుడు ఆధారాల సేకరణ సులభతరం అన్నారు. కెమెరాల ఏర్పాటుకు గ్రామంలోని వ్యాపార, వాణిజ్య దుకాణాల నిర్వాహకులు, నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘురాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాముత్తారం: మండలంలోని పెగడపల్లి, బోర్లగూడెం గ్రామాల్లో ఎస్సై మహేందర్‌కుమార్ సీసీ కెమెరాల ఏర్పాటు వాటి ఉపయోగంపై ప్రజలకు వ్యాపార, వాణిజ్య, రాజకీయ నాయకులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం వలన గ్రామాల్లో క్రైం రేటు తగ్గడమే కాకుండా గ్రామాల్లో అనుకోకుండా జరిగే కొన్ని సంఘటనలు సీసీకెమరాల ద్వారా బయటకు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గోడ కూలి వృద్ధురాలికి ..



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్వేత

రేగొండ: గోడ కూలి వృద్ధురాలికి తీవ్రగాయాలైన ఘటన మండల కేంద్రంలోని రావులపల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రావులపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి లక్ష్మి సోమవారం అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో గోడ కూలి ఆమెపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆ మె భర్త రాజయ్య చుట్టూ పక్కల వారికి తెలుపటంతో వారు 108కు సమాచారం ఇచ్చి పరకాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కా గా, సంఘటన స్థలాన్ని తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ప్రమాద వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నా రు. బాధిత కుటుంబానికి సాయం అందే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జూపాక నరేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు తుల్జారాణి, కుమారస్వామి పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

భూపాలపల్లి అర్బన్: కలకత్తాలో వైద్యురాలిని అత్యాచారం చేసి, హత్య చేసిన దుండుగలను కఠినంగా శిక్షించాలని ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు కేఎస్ కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో జిల్లా కేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక హనుమాన్ టెంపుల్ నుంచి గణేశ్ చౌక్ మీదుగా అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ.. నిత్యం పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకే నేడు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యురాలిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను శిక్షించకుంటే, ఐఎంఏ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రదాన్, శ్రీనివాస్, నవీన్, భరత్ రెడ్డి, ప్రవీణ్, లింగమూర్తి, సునీత, ప్రభుత్వ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది. అంబులెన్స్ డ్రైవర్లు, కాంపౌండర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు



అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న అధికారులు

కాటారం: మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలోని దుకాణాల యజమానులు షాపుల ముందు గల ఫుట్‌పాత్, ప్రధాన రహదారిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ నాగార్జునరావు హెచ్చరించారు. పంచాయతీ అధికారులతో కలిసి పోలీసులు మంగళవారం రాత్రి ప్రధాన కూడలిలో రోడ్లు, ఫుట్‌పాత్‌లపై వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న పలు అక్రమ నిర్మాణాలను తొలగించారు. దుకాణాల ఎదుట ఖాళీ స్థలం ఉండేలా చూసుకోవాలని సూచించారు. పశువుల యజమానులు తమ పశువులను ఇంటి వద్ద ఉంచుకోవాలని రోడ్లపైకి వదిలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై మ్యాక అభినవ్, ఎంపీఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్, పోలీసులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



తిరుపతి(ఫైల్)

టేకుమట్ల/మొగుళ్లపల్లి: మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన ఉద్దమారి తిరుపతి(35) మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రం శివారు చలివాగు వంతెన సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి వరి సీడ్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ విధుల్లో భాగంగా ద్విచక్రవాహనంపై మొగుళ్లపల్లికి వెళ్తున్నాడు. కాగా, చిట్యాల మండల కేంద్రానికి చెందిన చంద్రమౌళి ద్విచక్ర వాహనంపై పిడిసిల్లకు వస్తున్నాడు. ఈ క్రమంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదుగా ఢీకొన్నాయి. దీంతో తిరుపతి తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. చంద్రమౌళికి గాయాలు కావడంతో చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రి తరలించారు. మృతుడి తిరుపతికి భార్య మౌనిక, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత



మాట్లాడుతున్న వెంకటేశ్

కాటారం: డ్రగ్స్ నిర్మూలించి డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. డ్రగ్స్ నిర్మూలిద్దాం-సమాజాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ చేపట్టిన పాద్ర యాత్ర మంగళవారం కాటారం చేరుకుంది. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో 120 కిలో మీటర్ల పాదయాత్ర ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని అన్నారు. వివిధ రంగాల్లో రాణించాల్సిన యువత డ్రగ్స్, మత్తు పదార్థాల బారిన పడటం బాధాకరమన్నారు. యువత చెడు వ్యసనాలు, అసాంఘీక కార్యక్రమాల వైపు అడుగులు వేయడం ఆందోళనకరమైన విషయం అన్నారు. యువతకు సంబంధించిన ఎన్నో సమస్యలపై డీవైఎఫ్ఐ పోరాటం చేయడానికి నడుంకట్టిదని అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 7 నుంచి 13 వరకు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండాలంటే ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ప్రధాన కూడలిలో డీవైఎఫ్ఐ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్య నవీన్, నాయకులు గడ్డం కవిత, సుజాత, రజిత, సరిత, స్వాతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి

మల్హర్: ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, జిల్లా కార్యదర్శి వీరేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మనోహర్ రావు, ఎస్.కె మెహరాజ్ ఆధ్వర్యంలో మండలంలో మంగళవారం డీటీఎఫ్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ప్రమోషన్స్, బదిలీలతో పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. ఈ ఖాళీలను కొత్త డీఎస్సీ టీచర్ల ఫలితాలు ప్రకటించి నింపాలన్నారు. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభమై రెండున్నర నెలలు కావస్తుందని, కానీ ఇప్పటికి కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో టీచర్లు కొరత కారణంగా ఎఫ్ఏ 1 పరీక్షలు కూడా నిర్వహించలేదన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు చేపట్టాలని, అనేక సంవత్సరాలుగా ఒకే దగ్గర పని చేస్తూ కుటుంబాలకు దూరమవుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకుడు సుదర్శన్, జిల్లా కౌన్సిలర్స్ సాంబన్న రాజన్న కుమారస్వామి తిరుపతి చంద్రశేఖర్ సుభాన్ శివకష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానంపై అవగాహన



మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

మహాముత్తారం: అవయవాల దానంపై అవగాహన ముఖ్యమని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మనిషి మరణాంతరం ప్రతి ఒక్కరూ నేత్ర, శరీర అవయవాలు దానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వారి కుటుంబసభ్యులకు అవగాహన కల్పించి అవయవాలను దానం చేసే సంకల్పం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కామిడి సతీష్‌రెడ్డి, అనిల్‌నాయక్, సకారంనాయక్, చంద్రకళ, యాదగిరి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

రేగొండ(కొత్తపల్లిగోరి): వ్యాధులపై అప్రమత్తత అవసరం అని మండల వైద్యాధికారిని హిమబిందూ అన్నారు. కొత్తపల్లిగోరి మండలంలోని చిన్న కోడేపాక గ్రామంలో మంగళవారం వైద్యురాలు హిమబిందూ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతో పాటు, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. ప్రతీ మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ లేదా టీమోఫోస్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, ఎఎస్ఎం సుగుణ, మంజుల, పంచాయతీ కార్యదర్శి సరిత, ఆశ వర్కర్లు తిరుమల, సుమలత తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు నాగరాణి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ.. కాచి చల్లార్చిన నీరు తాగాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ఎఎస్ఎం శ్రీలత, పంచాయతీ కార్యదర్శి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు బానిసకావొద్దు



మాట్లాడుతున్న సదానందం

కాళేశ్వరం: విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసకావొద్దని ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ అన్నారు. మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని జిల్లాపరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు రాజేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై ఆసక్తిని పెంపొందించడానికి, మంచి నడవడికను నేర్పడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. అలాగే ఇంపాక్ట్ ఫౌండేషన్ శిక్షకులు మురారి సదానందం, జాడి శ్రీశైలం కథల రూపంలో నిజ జీవిత సంఘటనలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సువర్ణ, జ్యోతి, శిరీష భాయ్, శారద, శ్యామ్ పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులందరూ కలిసి దాతల సహకారంతో పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్‌ను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రారంభించనున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. కంప్యూటర్ మానిటర్లు యూత్‌ఫర్ సేవ-హైదరాబాద్, సీపీయూలు, బ్యాటరీలు సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ -హైదరాబాద్, కంప్యూటర్ గదిలో ఫర్నిచర్ గ్రామానికి చెందిన డా.కర్రె ప్రేమ్‌నాథ్‌రెడ్డి, ఎలక్ట్రికల్ సామగ్రి కర్రె దేవేందర్‌రెడ్డి అందజేసినట్లు వారు తెలిపారు. దాతలతో పాటు ల్యాబ్ పనుల సమన్వయ కర్తలు జాలిగపు రవీందర్, ఝాన్సీరెడ్డి పాఠశాల ప్రధానోధ్యాయురాలికి, కంప్యూటర్ ల్యాబ్‌కు అన్ని విధాలుగా సహకరిస్తున్న పూర్వ విద్యార్థి కర్రె అమర్ నాథ్‌రెడ్డిలకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.